



PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

ఆదివారం 22, ఫిబ్రవరి 2026 | సంపుటి :01 | సంచిక :3 | పేజీలు :3


## పల్లెల్లో గుప్పుమంటున్న
# గుడుంబా!



2



- గుట్టు చప్పుడు కాకుండా నాటు సారాయి తయారీ
- పల్లెల నుంచి పట్టణాల దాకా జోరుగా విక్రయాలు
- మద్యానికి బదులు సారా తాగుతున్న పేదలు
- తాగుడు మాటున చిత్తవుతున్న కుటుంబాలు
- గుడుంబా మూలాలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ

కేసముద్రం మండలంలోని పల్లెల్లో, మారుమూల తండాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది. గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు ఎన్నిసార్లు దాడులు చేసి అవగాహన కల్పించిన సారాను కాయడం విస్మరించడం లేదు. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది.

—కేసముద్రం ఫిబ్రవరి 21(ప్రభాత గమనం)



## హైదరాబాద్ లో
# భారీ ఉగ్రకుట్ర?

- చంచల్ గూడ జైలు ములాఖత్ నుంచి ఉగ్ర దాడికి ప్లాన్..
- ఇప్పటికే ముగ్గురు అరెస్ట్ - 4

అగ్రికల్చర్ ఏడీ ఆస్తులు
## రూ.50కోట్లు

- ఏకకాలంలో ఏడు చోట్ల ఏసీబీ దాడులు
- ఆస్తులను చూసి విస్తూపోయిన అధికారులు

4

## నేడు రెడ్యాలకు సీఎం రాక..
-3



‘ఆపరేషన్ కగార్-2’లో
## వెనకడుగు వేయం

- మార్చి 31 నాటికి మావోయిస్టు విముక్త భారత్
- మరోసారి ఉద్ఘాటించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

03

## పార్కింగ్
# పరేషాన్!



- కేసముద్రంలో వైన్స్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- ఇండ్లముందే మందుబాబుల పార్కింగ్
- ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు
- ట్రాఫిక్ జాంతో స్థానికుల ఇక్కట్లు

2

కేసముద్రం మండలం కేంద్రంలో లక్ష్మీ నరసింహ షాప్ వైన్స్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాప్ కు వచ్చే మందుబాబులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ పరిసరాలను కలుషితం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.షాప్ కు వచ్చే వారు తమ వాహనాలను ఇళ్ల ముందు, గల్లీల్లో ఇష్టానుసారంగా పార్క్ చేయడంతో నివాసితులు ఇళ్లలోకి వెళ్లడం, బయటకు రావడం కూడా కష్టంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ , ఇతర వాహనాలు కూడా లోపలికి రాలేని పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోతున్నారు

— ప్రభాత గమనం, కేసముద్రం

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

## పల్లెల్లో గుప్పుమంటున్న

# గుడుంబా!

- గుట్టుగా గుడుంబా తయారీ
- పల్లెల నుంచి పట్టణాల దాకా జోరుగా విక్రయాలు
- మద్యానికి బదులు సారా తాగుతున్న పేదలు
- గుడుంబా మూలాలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ

**కేసముద్రం ఫిబ్రవరి 21(ప్రభాత గమనం):**
కేసముద్రం మండలంలోని పల్లెల్లో, మారుమూల తండాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది. గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు ఎన్నిసార్లు దాడులు చేసి అవగాహన కల్పించిన సారాను కాయడం విస్మరించడం లేదు. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది.

**- జోరుగా నాటుసారా తయారీ**

మండలంలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని వివిధ ప్రాంతాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ బాటిల్లలో నింపి రవాణా చేస్తున్నారు. ముఖ్యంగా ఉప్పరపల్లి,భవానీ గడ్డతండా,ఎన్టీఆర్ నగర్, మర్రితండా, అర్పణపల్లి తదితర గ్రామాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. గోప్యతండా నుంచి ద్విచక్రవాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు.ఉప్పరపల్లి గ్రామంలో కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారుచేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేసింది. దీంతో పాటు సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పు మంటోంది. కొందరు తమ కోసం యూరియా, చక్కెర,కుల్లిన పండ్లతో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా మరి కొందరు బెల్లం, కుళ్లిన అరటిపండ్లు, ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.

**- మందుబాబులు నాటుసారా వైపు**

మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు



జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కోనాలన్నా రూ.200కు పైగానే ఖర్చవుతోంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరల్లో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో పేదలు, కూలీలు నివసించే పలు కాలనీల్లో గుడుంబా, సారాను కొందరు ఇనుప వస్తువులు తయారు చేసే వ్యక్తులు ఎక్కువగా తాగుతున్నట్లు తెలుస్తోంది. అలాగే ఉప్పరపల్లిలో పదుల కొద్ది అమ్మకందారులు ,కేసముద్రం స్టేషన్ లతో పాటు పలు గ్రామాల్లోనూ గుడుంబా అమ్మకాలు గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్నట్లు తెలుస్తోంది. రోజువారి కూలీ పనులు చేసుకుని బతికేవారు చాలా మంది సారా, గుడుంబా తాగుతున్నట్లు సమాచారం.

### పదుల సంఖ్యలో గుడుంబా కేంద్రాలు

ఎల్లయ్య (ఉప్పరపల్లి గ్రామస్థుడు)

**మా ఊరిలో పదుల సంఖ్యల్లో గుడుంబా అమ్ముతున్నారు. గుడుంబా తాగి చాలామంది పేదలు అనారోగ్య పాలై మృతి చెందారు. మరి కొంతమంది హాస్పిటల్ పాలయ్యారు. ఇంత తతంగం జరుగుతున్న అధికారులు సీరియస్ గా చర్యలు తీసుకోవట్లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉప్పరపల్లి గ్రామంలో గుడుంబాను నిర్మూలించాలని వేడుకుంటున్నాం.**

### తయారీపై కొరవడిన నిఘా



మండలంలో నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎండాకాలం సీజన్ కావడంతో పంట చేన్ల వద్ద గుట్టుగా తయారు చేస్తున్నారు. అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది...

# పార్కింగ్ పరేషాన్..

- కేసముద్రంలో వైన్స్ నిర్వాహకుల ఇష్టారాజ్యం
- ఇండ్లముందే మందుబాబుల పార్కింగ్
- ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు
- ట్రాఫిక్ జాంతో స్థానికుల ఇక్కట్లు

**మహబూబాబాద్ ఫిబ్రవరి 21(ప్రభాత గమనం):**
కేసముద్రం మండలం కేంద్రంలో  లక్ష్మీ నరసింహ షాప్ వైన్స్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాప్‌కు వచ్చే మందుబాబులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ పరిసరాలను కలుషితం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.షాప్‌కు వచ్చే వారు తమ వాహనాలను ఇళ్ల ముందు, గల్లీల్లో ఇష్టానుసారంగా పార్క్ చేయడంతో నివాసితులు ఇళ్లలోకి వెళ్లడం, బయటకు రావడం కూడా కష్టంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఇతర వాహనాలు కూడా లోపలికి రాలేని పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోతున్నారు.అదే సమయంలో మందుబాబులు ఇళ్ల పక్కనే మూత్ర విసర్జన చేయడం, అసభ్య పదజాలంతో మాట్లాడటం వల్ల మహిళలు, పిల్లలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, కుటుంబాలతో ప్రశాంతంగా నివసించే పరిస్థితి లేకుండా పోయిందని



పేర్కొన్నారు. పలు మార్లు వైన్స్ షాప్ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, పోలీసులు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చినా శాశ్వత పరిష్కారం దొరకలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాప్ వద్ద సరైన పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు లేకపోవడమే ఈ సమస్యలకు కారణమని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైన్స్ షాప్ వద్ద కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌పై ఆంక్షలు విధించాలని, అవసరమైతే షాప్‌ను నివాస ప్రాంతానికి దూరంగా తరలించాలని కేసముద్రం వాసులు డిమాండ్ చేస్తున్నారు..

## ఉపాధి హామీ కూలీల

# హాజరు శాతం పెరిగేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ ఫిబ్రవరి 21(ప్రభాత గమనం) :**
ఉపాధి హామీ కూలీల ఆదర్శ శాతం పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు జిల్లా సమీకృత భవనంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్ లక్ష్యము సాధించడంలో వెనుకబడిన మండలాలు వారం రోజులలోపు ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.ఉపాధి హామీ కూలీల సమీకరణ ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి భాధ్యత అని ఈ విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి  అలసత్వం వహించరాదని తెలిపారు.అదేవిధంగా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతున్న నర్సరీలలో వంద శాతం బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాల డిబ్లింగ్ జరగాలని పేర్కొన్నారు. ఈ విషయంలో సంబంధిత మండల పంచాయతీ అధికారులు మండల పరిషత్ అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తగు శ్రద్ధ వహించాలని అన్నారు. ఉపాధి హామీ పనులన్నీ వెంటనే మొదలుపెట్టాలని తెలిపారు.ఇప్పటికే పూర్తయిన పనులన్నింటినీ ఆన్లైన్లో కంప్లీట్ అని చూపించాలని అందరూ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లను ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లను అలాగే జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారి, నిర్వాహక ఇంజనీర్లు,సహాయ కార్యనిర్వాయక ఇంజనీర్, మండలాల నుండి ప్రోగ్రాం అధికారులు, మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులు,అదనపు ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

- గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు
- వేసవిలో కూరగాయల సాగు లాభదాయకం
- జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న కూరగాయల విస్తీర్ణం

**మహబూబాబాద్ ఫిబ్రవరి 21(ప్రభాత గమనం) :** కూరగాయల సాగుతూ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి మరియన్న అన్నారు. శనివారం మహబూబాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్, మిరప, కూరగాయలు, మొదలైన పంటలను పరిశీలించి మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యాసంగిలో వంగ, దోస, సొర, గోరు చిక్కుడు, బెండ, ఆకు కూరలు, మునగ మరియు షేడ్ నెట్స్ క్రింద టమాట, కీర మొదలైన మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు ద్వారా ఎకరానికి యాభై వేల వరకు ఆదాయం వస్తుందన్నారు. పంట మార్పిడి ద్వారా పంటలు సాగు చేయాలని రైతులకు తెలిపారు.కూరగాయల సాగులో నూతన, ఆధునిక పద్ధతులు పాటించాలన్నారు.సాగు–షేడ్ నెట్ లలో, ట్రెల్లిస్, ఎగబాకించే పద్ధతి, పందిరి సాగు మొదలైన నూతన ఆధునిక పద్ధతులు,రైతులు నిత్యం ఆదాయం ఇచ్చే కూరగాయల పంటల సాగు వైపు వెళ్లాలని పేర్కొన్నారు. జిల్లాలో 5 వేల ఎకరాల పై చిలుకు కూరగాయల సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులు కూరగాయల సాగుకు పలు రాయితీలు ఎకరానికి రూ.2100 అంతర పంటల సాగుకు, కూరగాయల శాశ్వత పందిరి నిర్మాణానికి ఎకరానికి లక్ష రూపాయల రాయితీ మరియు ఎకరానికి రూ.10వేల కూరగాయల నారు మొక్కలను సరఫరా రాయితీ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

**పండ్ల తోటల సాగుతో లాభాలు**

నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలైన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందాలని రైతులకు సూచించారు.ప్రతి రైతు తమ పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువుల వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుహాసిని హార్టికల్చర్ శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల, ఉద్యాన విస్తరణ అధికారి బి. రమేష్, ఆగస్టీన్, సర్పంచ్ ఇస్లావత్ శంకర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెడ్యాలకు సీఎం రాక..

**మహబూబాబాద్ ఫిబ్రవరి 21(ప్రభాత గమనం) :**



మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్రనాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టివి చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి సోదరుల తండ్రి రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో వెన్నం సోదరులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రెడ్యాల గ్రామానికి రానున్నారు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు బేగంపేట నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం మధ్యాహ్నం రెండున్నర గంటలకు రెడ్యాల చేరుకుంటారు.వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్రపటం ఎదుట నివాళులు అర్పించి, వెన్నం సోదరులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మధ్యాహ్నం మూడు గంటలకు రెడ్యాల నుంచి బయలుదేరుతారు.అనంతరం మధ్యాహ్నం మూడున్నర గంటలకు దేవాదుల ప్రాజెక్టు కు చేరుకుని సాయంత్రం వరకు దేవాదుల ప్రాజెక్టు ను సందర్శించి రివ్యూ నిర్వహిస్తారు.అక్కడ నుంచి బయలుదేరి బేగంపేట చేరుకుంటారు.



# కౌన్సిలర్ ను కలిసిన కాట్రపల్లి నాయకులు

**కేసముద్రం ఫిబ్రవరి 21(ప్రభాత గమనం):** కేసముద్రం మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన పురం రాజమణి రమేష్ ను కాట్రపల్లి అంబేద్కర్ యువజన సంఘ నాయకులు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తమ వార్డ్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జల్లె యాకాంబ్రం, జల్లె రవీందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ కగార్-2'లో వెనకడుగు వేయం

- మార్చి 31 నాటికి మావోయిస్టు విముక్త భారత్
- మరోసారి ఉద్ఘాటించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**ప్రభాత గమనం, న్యూఢిల్లీ :** ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో చేపడుతున్న ఆపరేషన్ కగార్–2 విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. అస్సాంలోని గౌహతిలో శనివారం నిర్వహించిన 87వ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) దినోత్సవంలో ఆయన మాట్లాడారు. గతేడాది వేసవిలో 45 డిగ్రీల ఎండలో భద్రతా దళాలు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించాయని కొనియాడారు. కఠినమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా 31 మంది మావోయిస్టులను హతమార్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. దేశాన్ని 'రెడ్ టెర్రర్' నుంచి విముక్తి చేయడంలో సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు కీలక పాత్ర పోషించాయని చెప్పారు. గతంలో 12 రాష్ట్రాల్లోని అనేక జిల్లాల్లో విస్తరించిన నక్సలిజం ఇప్పుడు అంతిమ దశకు చేరుకుందని వివరించారు. కేవలం మూడేళ్ల వ్యవధిలో ఈ క్లిష్టమైన లక్ష్యాన్ని సాధించగలిగామని ధీమా వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రస్తుతం రాళ్లదాడుల ఘటనలు



పూర్తిగా ఆగిపోయాయని మంత్రి పేర్కొన్నారు. అంతర్గత భద్రతను కాపాడటంలో భద్రతా దళాల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీఆర్పీఎఫ్ పోషిస్తున్న పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

# కేసముద్రంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- మున్సిపల్ అధికారుల దూకుడు
- జ్యోతిబా పూల్ సెంటర్ వద్ద అక్రమ నిర్మాణ పనులను అడ్డుకున్న సిబ్బంది

**ప్రభాత గమనం, కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై శనివారం అధికారులు ఉక్కుపాదం మోపారు. పట్టణంలోని జ్యోతిబాపూలే సెంటర్ వద్ద అనుమతులు లేకుండా చేపట్టిన భవన నిర్మాణాన్ని మున్సిపల్ సిబ్బంది అడ్డుకున్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేసీబీతో అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక అంతస్తు నిర్మాణం పూర్తి చేసి రెండో అంతస్తు పనులు మొదలుపెట్టడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారుల రాకతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిర్మాణ సామాగ్రి పాడవుతుందని, వాటిని తొలగించుకోవడానికి సమయం కావాలని మేస్త్రీ వేడుకోవడంతో అధికారులు రెండు రోజుల గడువు ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి కట్టడాలకైనా ముందస్తు అనుమతులు తప్పనిసరని కమిషనర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా జరుగుతున్న అక్రమ కట్టడాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం నుంచి పరిహారం పొందిన కొందరు యజమానులు హద్దులు దాటి నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డుకు అవసరమైన స్థలాన్ని వదిలిపెట్టకుండా అక్రమంగా ముందుకు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. వివక్ష చూపకుండా అన్ని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# హైదరాబాద్ లో భారీ ఉగ్రకుట్ర?

- చంచల్ గూడ జైలు ములాఖత్ నుంచి ఉగ్ర దాడికి ప్లాన్..
- ఇప్పటికే ముగ్గురు అరెస్ట్

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

ఉగ్రవాద దాడులకు కుట్ర చేస్తున్నారన్న ఆరోపణలతో మరోసారి హైదరాబాద్‌లో తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్ నగరంలో భారీ విధ్వంసానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. చంచల్‌గూడ జైలు ములాఖత్ నుంచి ఈ ఉగ్ర కుట్రకు ప్రణాళికలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో హైదరాబాద్‌లో ఉగ్రకుట్రకు ప్లాన్ జరుగుతున్నట్లు నిఘా వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. చంచల్‌గూడ జైలు నుంచే ఈ ఉగ్రకుట్రకు ప్లాన్ చేస్తున్న్నట్లు అనుమానిస్తున్నారు. జైలు నుంచే ఉగ్ర కుట్రకు ప్రణాళికలు సాగినట్లు అనుమానాలు వస్తున్నాయి. మరోవైపు.. వరుసగా పేలుళ్లు జరిపేందుకు కుట్ర చేస్తారన్న ఆరోపణల కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని



అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు పటిష్ఠ నిఘా పెట్టారు. మరీ ముఖ్యంగా మూసారాంబాగ్, మలక్‌పేట్, సైదాబాద్ ప్రాంతాలు ప్రస్తుతం పోలీసుల కంట్రోల్‌లో ఉన్నాయి. పాకిస్తాన్ అడ్డాగా పనిచేసే లష్కరే తోయిబా అనే ఉగ్రసంస్థకు చెందిన ఉగ్రవాది.. చంచల్‌గూడ జైలు నుంచి ఈ ఉగ్రకుట్ర చేసినట్లు ఆరోపణలు రావడంతో అలర్ట్ అయ్యారు. ఈ ఉగ్రవాదితో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన తన భార్యతో ఆ టెర్రరిస్ట్ ఉగ్రదాడుల గురించి సంభాషణలు చేసినట్లు సమాచారం. తన భార్య ద్వారా జైలు నుంచి బయటికి ఉగ్ర సమాచారాన్ని చేరవేసినట్టు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఉగ్రకుట్రకు ఉగ్రవాదులు ప్లాన్ చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. నగర పోలీసులు హై అలర్ట్ అయ్యారు. హైదరాబాద్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పటిష్ఠ భద్రత చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు.. దేశ రాజధాని ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశాలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలు ఇప్పటికే హెచ్చరించిన వేళ.. హైదరాబాద్‌లో కూడా అలాంటి దాడుల హెచ్చరికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ వద్ద ఆలయాల్లో పేలుళ్లు జరిపేందుకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరించాయి. భారీ ఎత్తున ఐఈడీ పేలుళ్లకు ప్రయత్నాలు ఉగ్రవాదులు చేస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించాయి.

## పత్తి రైతులకు తీపి కబురు

- ఈ నెలాఖరు సీసీఐ కొనుగోలు కేంద్రాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

తెలంగాణలోని పత్తి రైతులకు గుడ్‌న్యూస్. పత్తి కొనుగోళ్లపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) తీపికబురు అందించింది. ప్రస్తుతం రైతుల వద్ద నిలువ ఉన్న, లేట్ క్రాఫ్ ద్వారా సేకరిస్తున్న పత్తిని కొనుగోళ్లను పొడిగించింది. నిజానికి ఈనెల 22తో సీసీఐ పత్తి కొనుగోళ్లు ముగియాల్సి ఉంది. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు పొడిగిస్తూ తాజాగా సీసీఐ నిర్ణయం తీసుకుంది. మంత్రి తుమ్మల ఆదేశాలతో నిన్న వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ, కేంద్ర జౌళి శాఖకు ప్రత్యేకంగా లెటర్ రాశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పొడిగించిన గడువును వినియోగించుకొని రైతులు పత్తిని అమ్ముకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మంత్రి తుమ్మల కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా సీసీఐ గడువును పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా నేటి నుంచి తెలంగాణలో సీసీఐ కొనుగోలు కేంద్రాని మూసివేస్తామని ముందుగా అధికారులు ప్రకటించారు. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దళారులను ఆశ్రయిస్తే గిట్టుబాటు కాదని.. ధర తక్కువ వస్తుందని బయపడ్డారు. నిజానికి ఈ ఏడాది సీజన్ ఆరంభం నుంచి సీసీఐ తేమ పేరిట కోతలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. పత్తికి మద్దతు ధర సీసీఐ కొనుగోళ్ల ప్రారంభంలో రూ. 8110 ఉండగా తేమ పేరుతో భారీగా కోత విధించడారు. దీంతో చాలా మంది రైతులకు సరైన మద్దతు ధర లభించలేదు. దీంతో తక్కువ ధరకే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఈ ఏడాది అకాల వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గింది. దానికి తోడు పంట కూడా ఆలస్యంగా చేతికొచ్చింది. ప్రతి ఏడాది మార్చి వరకు కొనుగోలు చేసే సీసీఐ అధికారులు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను మూసివేసేందుకు నిర్ణయించుకోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. సీసీఐ తాజా నిర్ణయం రైతుల్లో ఆనందాన్ని నింపింది.

## కామారెడ్డిలో ఉద్రిక్తత

- ఎమ్మెల్యే కాటిపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద హైటెన్షన్
- కాంగ్రెస్ నేత కారుకు నిప్పు

ప్రభాత గమనం, కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లతో పొలిటికల్ వార్ మొదలైంది. ఇవాళ ఉదయం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద హై టెన్షన్ నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టాయి. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి.. ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే కాటిపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, అరోరా కాలేజీ భూములు, శిశు మందిర్ పాఠశాల విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్న క్రమంలో కామారెడ్డిలో హైటెన్షన్ వాతావరణం నడుస్తోంది. ఈ క్రమంలో దమ్ముంటే చర్చకు రావాలంటూ కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సవాల్ విసిరారు. ఇవాళ ఉదయం శిశుమందిర్ వద్దకు చర్చకు రావాలని షబ్బీర్ అలీని ఛాలెంజ్ చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలు శనివారం ఉదయం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంపు ఆఫీసు దగ్గరికి చేరుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డి కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. అనంతరం కారుకు నిప్పు పెట్టారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా వినలేదు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములకు సంబంధించి తనపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలకు సాక్ష్యాలు తీసుకొని శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక శిశు మందిర్ వద్దకు రావాలని, తాను స్వయంగా వస్తానని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీ భూముల నుంచి స్థలాలు పొందిన సంస్థల ప్రతినిధులు, అధికారులు వస్తారన్నారు. నిజానిజాలు నిర్ధారణ చేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు సాక్ష్యాలతో రావాలని కోరారు. అయితే, కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్దకు వెళ్లడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం కాటిపల్లిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు.



## అగ్రికల్చర్ ఏడీ ఆస్తులు రూ. 50 కోట్లుపైనే!

- ఏకకాలంలో ఏడు చోట్ల ఏసీబీ దాడులు

ప్రభాత గమనం, నెట్ వర్క్: అక్రమార్కులపై ఏసీబీ పంజా విసిరింది. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) సుందరి కిరణ్ కుమార్ ఇల్లు, కార్యాలయాలతో పాటు మరో ఆరు చోట్ల ఏసీబీ అధికారులు శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో ఆయన సంపాదించిన అక్రమ ఆస్తుల చిట్టా చూసి అధికారులు సైతం విస్తుపోయారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన కిరణ్ కుమార్.. సూర్యాపేట, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. సోదాల్లో భాగంగా సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమి, 10 విలువైన ప్లాట్లు, ఐదు ఫోర్ వీలర్ వాహనాలు (కార్లు), ఐదు ట్రాక్టర్లు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. వీటి ప్రభుత్వ విలువ రూ. 15 కోట్లు అని చెబుతున్నప్పటికీ, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ. 50 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వెల్లడించారు.

## సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో మూడు జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం

**ప్రభాత గమనం, హనుమకొండ:**

బాలల హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ , విద్యా, వైద్యారోగ్య, కార్మిక, పోలీస్ శాఖల అధికారులు, బాలల న్యాయ మండలి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కమిషన్ సందర్శనలో ఆనేక సమస్యలు గుర్తించామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని, హనుమకొండ, వరంగల్ డీఈవోలు సత్వర చర్యలు తీసుకోవాలని



సూచించారు. జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, ఇమ్యూనైజేషన్ స్టేటస్ వివరాలను అందించాలని హనుమకొండ డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. బాల్య వివాహాలపై నివేదికను అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారులకు తెలియజేశారు. త్వరలో బాల్య వివాహ నిషేధ చట్టంపై, బాల్య వివాహాల నిర్మూలనపై, పోక్సో చట్టం పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అన్నారు. సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యులు మరిపల్లి చందన, బండి అపర్ణ, కంచర్ల వందన గౌడ్, వచన్ కుమార్, ప్రేమలత అగర్వాల్, డీఆర్వో వైవీ గణేష్, ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మి బాయి , జిల్లా సంక్షేమ అధికారులు విశ్వజ, మల్లీశ్వరి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, అడిషనల్ డీసీపీ ఎన్ రవి, భూపాలపల్లి ఆడిషనల్ ఎస్పీ నరేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ లు అనిల్ చందర్ రావు, వసుధ, బాలల న్యాయ మండలి సభ్యులు డాక్టర్ కే గోపికా రాణి, ఎం సుభాష్, ఇంచార్జి డిసిపివోలు ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, జి తిరుపతి, కార్మిక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.